10 Anniversary Celebration
www.tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం..
మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 27
పేజీలు : 4
బుధవారం 13.08.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

10వ వసంతంలో "టీ-మీడియా"
మరో ముందడుగు
టీ-మీడియా
న్యూస్ ఛానల్
ఆగష్టు 13న ప్రారంభం
ముఖ్యఅతిథులు :
టీ-మీడియా కుటుంబ సభ్యులు
మధ్యాహ్నం 12 గంటలకు
ఆన్‌లైన్ లింక్ ద్వారా టీ-మీడియా కుటుంబంలో ఉచిత సభ్యత్వం





## ప్రభుత్వ సిబ్బందికి
# సెలవులు రద్దు

- భారీ వర్షాల దృష్ట్యా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన




**టీ మీడియా, ఆగష్టు 12, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు, అధికారులకు సీఎం రేవంత్? రెడ్డి సూచనలు చేశారు. మూడు రోజుల పాటు అన్నిశాఖల ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు రద్దు చేయాలని సీఎం ఉన్నతాధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావ జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని, నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల సేవలు వాడాలని సూచించారు.

### కంట్రోల్ రూమ్ ద్వారా అప్రమత్తం

విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలన్న సీఎం వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుని పనిచేయాలని అన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ముందే సిబ్బందిని ఆ ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు చేసి, ఎమర్జెన్సీ సేవలకు డాక్టర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని, కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు.

### రోడ్లపై నీరు నిలిచిపోయే పరిస్థితి

వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం వేగంగా చేరవేయాలని, భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని సీఎం రేవంత్? రెడ్డి ఆదేశించారు. ఇటీవల కుంభవృష్టి వల్ల భారీ నష్టం వాటిల్లుతోందన్న సీఎం పట్టణాల్లో 24 గంటల్లో 2 సెంటీ మీటర్ల వర్షపాతానికి సరిపోయే వ్యవస్థ మాత్రమే ఉందని అన్నారు. 2 గంటల్లో 30 నుంచి 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైతే మన వ్యవస్థ సరిపోదని, అధికారులు ఏం చేసినా రోడ్లపై నీరు నిలిచిపోయే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అవసరమైతే విద్యా సంస్థలకు సెలవులపై చర్యలు తీసుకోవాలని, ఐటీ ఉద్యోగులు ఇంటి నుంచి పనిచేసేలా అప్రమత్తం చేయాలని రేవంత్? రెడ్డి అభిప్రాయపడ్డారు. వీలైనంత వరకు ప్రజలు రహదారులపైకి రాకుండా చూడాలని, ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశు సంపదకు నష్టం జరగకుండా చూడాలని అన్నారు. జంట నగరాల్లో పాత భవనాల నుంచి ప్రజలను ఖాళీ చేయించాలని, విద్యుత్ సరఫరా నిలిచిపోతే వెంటనే పునరుద్ధరించే పనులు చేపట్టాలని ఆదేశించారు. రాబోయే 72 గంటలు అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 4లో..

# మూసీలో పెరిగిన వరద ప్రవాహం

- **మూసారాంబాగ్ వంతెనపై రాకపోకలు బంద్**

**టి మీడియా, ఆగస్టు 12,హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ నగరంలో కురిసిన భారీ వర్షాలకు అంబర్‌పేట్ వద్ద మూసారాంబాగ్ వంతెన పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. రోజురోజుకూ వరద ప్రవాహం పెరగడం వల్ల బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను ట్రాఫిక్ పోలీసులు నిలిపివేశారు. అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్?నగర్ వెళ్లే వాహనదారులను దారి మళ్లించారు. మలక్‌పేట్ నుంచి ముసారాంబాగ్ బ్రిడ్జి మీదుగా అంబర్‌పేట్ పరిసర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులను కూడా దారి మళ్లించారు.

**వర్షాకాలంలో తీవ్రమైన సమస్య**

మలక్?పేట్? నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకున్నారు. మూసారాంబాగ్? బ్రిడ్జి పైనుంచి వరద నీరు ప్రవహించిన ప్రతిసారీ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వాహనదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్త నడకన సాగడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన పనులు మొదలు పెట్టి దాదాపు రెండేళ్లయినా కేవలం 20 శాతమే పూర్తవడం గమనార్హం.
మూసీ నదిపై ముఖ్యమైన ప్రాంతాల్లో 15 వంతెనల నిర్మాణానికి ప్రణాళిక జరగ్గా, కేవలం రెండుచోట్లే పనులు మొదలయ్యాయి. వాటిలో ఓ చోట పనులు అర్ధాంతరంగా నిలిచిపోగా, మిగిలిన ఒక్క పనిని కూడా జీహెచ్ఎంసీ సకాలంలో పూర్తి చేయలేక నానా అవస్థలు పడుతోంది. మూసారాంబాగ్‌లో రెండేళ్ల కిందట హైలెవల్ బ్రిడ్జి పనులు మొదలవగా ఇప్పటికీ కేవలం 20 శాతం పనులే జరిగాయి. నత్తనడకన సాగుతున్న పనులతో అంబర్‌పేట్, మలక్‌పేట్ మధ్య రాకపోకలు సాగించే వాహనదారులు చినుకు పడితే అంతే నరకం చూస్తున్నారు. వాహనదారులు అదనంగా 5 కిలో మీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

**భూసేకరణ అయ్యేనా**

జంట జలాశయాల నుంచి మూసీలోకి నీటిని వదిలినప్పుడు నదిలోని ప్రవాహం ముసారాంబాగ్ బ్రిడ్జి అంచునుతాకేది. పాతకాలం బ్రిడ్జి అయినందున వరద ఉధృతి పెరిగిన ప్రతి సందర్భంలోనూ ట్రాఫిక్ పోలీసులు ఆ మార్గంలో వాహనాల రాకపోకలను నిలిపేసేవారు. ఇలాంటి పరిస్థితి మంచిరేవుల తదితర ప్రాంతాల్లో కూడా ఉంటుంది. సమస్య పరిష్కారానికి గత బీఆర్?ఎస్? సర్కారు మూసీపై 15 చోట్ల ఎత్తయిన వంతెనలను నిర్మించేందుకు రూ.545 కోట్లతో ముందస్తు ప్రణాళికను సైతం సిద్ధం చేసింది.

**మూసీనది పునరుజ్జీవ కార్యక్రమం**

సన్‌సిటీ, అత్తాపూర్, పీర్జాదిగూడ, మూసారాంబాగ్ ప్రాంతాల్లో బ్రిడ్జీల నిర్మాణానికి మట్టి పరీక్షలు కూడా పూర్తి అయ్యాయి. చివరకు మూసారాంబాగ్ వద్ద జీహెచ్ఎంసీ(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్), పీర్జాదిగూడలో హెచ్ఆర్‌డీసీఎల్ (హైదరాబాద్ రహదారుల అభివృద్ధి సంస్థ) పనులను చేపట్టాయి. అంతలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. సీఎం రేవంత్‌రెడ్డి మూసీనది పునరుజ్జీవ కార్యక్రమాన్ని చేపడతామనడంతో ఇక్కడ ఫుల్?స్టాప్? పడింది. మూసీ నది



మాస్టర్ ప్లాన్ అధ్యయనం పూర్తయ్యాకే వంతెనలను నిర్మించాలని సర్కారు నిర్ణయించింది. దాంతో పీర్జాదిగూడలోని పనులను హెచ్ఆర్‌డీసీఎల్ అర్ధాంతరంగా మధ్యలోనే నిలిపేసింది. తీవ్రమైన వరద సమస్య వల్ల ఒక్క మూసారాంబాగ్ బ్రిడ్జి నిర్మాణానికే ప్రభుత్వం అంగీకరించింది. అక్టోబరు 2023లో జీహెచ్ఎంసీ రూ.34 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించగా ఇప్పటివరకు కేవలం రూ.8 కోట్ల నిధులు మాత్రమే ఖర్చు చేశారు. అంబర్‌పేట్ నుంచి మలక్‌పేట్ వైపు బ్రిడ్జి కోసం 52 ఆస్తులను సేకరించాల్సి ఉండగా వాటిని ఇచ్చేందుకు యజమానులు ససేమిరా అంటున్నారు. భూసేకరణ సమస్యతో ఇంజినీర్లు మూసీ నదిలోనే నాలుగు పిల్లర్లు నిర్మించి స్లాబు పనులకే పరిమితమయ్యారు. కానీ లక్ష్యం ప్రకారం రెండేళ్లలో మొత్తం పనులు పూర్తవాల్సి ఉండగా పరిస్థితి చూస్తే నాలుగేళ్లు పట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## ఓఆర్ఆర్‌ను కలుపుతూ
# నలుదిశగా మెట్రో
### 2050 నాటికి పూర్తి చేసేలా అధికారుల ప్లానింగ్

**టి మీడియా, ఆగస్టు 12,హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్‌లో రోజువారీ రాకపోకలు సాగిస్తున్న వారిలో ప్రజారవాణాను వినియోగిస్తున్నవారు 28శాతం ఉన్నారు. అందులో 3శాతం మంది మెట్రోను ఉపయోగిస్తున్నారు. రద్దీ నేపథ్యంలో వ్యక్తిగత వాహనాల వాటా పెరుగుతున్నట్లు హెచ్ఎండీఏ, లీ అసోసియేట్స్?తో చేపట్టిన సర్వేలో వెల్లడైంది. నానాటికి జటిలంగా మారుతున్న ట్రాఫిక్? సమస్యకు మెట్రో సేవలు విస్తరించడమే పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్? మెట్రోపాలిటన్ ఏరియాలు 2050 నాటికి ఏ ప్రాంతంల

మిగతా 4లో..

# జస్టిస్ వర్మపై ఆరోపణ
### విచారణకు త్రిసభ్య కమిటీ

- **లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా**

**టి మీడియా, ఆగస్టు 12,ఢిల్లీ బ్యూరో:** ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయటపడిన కేసులో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోదించారు. జస్టిస్ యశ్వంత్‌వర్మపై వచ్చిన ఆరోపణలపై విచారణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశారు. ఈ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ,

మిగతా 4లో..



# శ్రీశైలం ప్రాజెక్టు 4 గేట్లు ఎత్తి నీటి విడుదల

**టి మీడియా, ఆగస్టు 12,శ్రీశైలం :** ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద నీరు వస్తుండడంతో నీటి పారుదలశాఖ అధికారులు 4 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ సీజన్‌లో మూడోసారి గేట్లు ఎత్తారు. జూరాల , సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వస్తున్న నీటితో శ్రీశైలంలోకి 2,02,456 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా 2,09,199 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.పోతిరెడ్డిపాడు హెచ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,808 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు అధికారులు వివరించారు. నాలుగు స్పిల్‌వే గేట్ల ద్వారా 1,08,076 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను 882.70 అడుగులకు నీరు వచ్చి చేరిందన్నారు. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు ప్రస్తుతం 202.96 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. ప్రాజెక్టు 4 గేట్లు ఎత్తి నీటి విడుదల

# ఉద్యోగం ఆశ చూపి
# వ్యభిచారం


- బంగ్లా నుంచి వ్యభిచార బంగ్లాలకు
- మర్దన కేంద్రాలు, బ్యూటీపార్లర్‌లలో

**టి మీడియా, ఆగస్టు 12,హైదరాబాద్ బ్యూరో:** పేదరిక పరిస్థితుల వల్ల వారికి ఉద్యోగం వైపు ఆశ పుడుతుంది. ఉపాధి లభిస్తుందనే గంపెడాశతో వారిని అనువుగా మార్చుకొని బాలికలు, యువతులను అక్రమంగా దేశ సరిహద్దు దాటిస్తున్నారు. కొన్ని ముఠాలు వారిని అక్రమంగా భారతదేశంలోని కోల్?కతా, హైదరాబాద్? వంటి నగరాలకు తరలించి వారిని బానిస కూలీలుగా, ఇళ్లల్లో పని మనుషులుగా మార్చేస్తున్నారు. ఆ తర్వాత అందంగా కనిపించే వారిని డ్యాన్స్? బార్లు, మసాజ్? పార్లర్లు, వ్యభిచార గృహాలకు విక్రయిస్తున్నారు.ఈ ఏడాది నగరంలోకి అక్రమంగా ప్రవేశించిన విదేశీయులను గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు 60 మందిని గుర్తిస్తే, వారిలో 30 మంది బంగ్లా అమ్మాయిలే ఉన్నారు. తాజాగా బండ్లగూడ పరిధిలో బంగ్లా అమ్మాయిలతో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను అరెస్ట్ చేసి, అధికారులు సేకరించిన సమాచారంతో నగరానికి చెందిన ఏజెంట్లకు అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా ముఠాలతో సంబంధాలున్నట్టు నిర్ధారణకు వచ్చారు. ఇప్పటికే నగరంలో 30 మందికి పైగా ఏజెంట్ల వివరాలు సేకరించినట్లు సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్యకుమార్ సమాచారం ఇచ్చారు.

### అందం, వయసు ఆధారంగా రేటు

బంగ్లాదేశ్?లో పేదరిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని అక్రమ రవాణాదారులు బాలికలు, యువతులను అక్రమంగా దేశ సరిహద్దు దాటిస్తున్నారు. ఇటీవల ఎక్కువగా సోనాయ్ నది దాటించి కోల్‌కతాకు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మర్దన కేంద్రాలు, బ్యూటీపార్లర్లలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామంటూ ఏజెంట్లకు అప్పగిస్తున్నారు. ఒక్కో అమ్మాయిని రూ.20-40 వేల వరకు కొనుగోలు చేసి, ఆ తర్వాత వారి అందం, వయసును బట్టి రూ.లక్ష వరకూ విక్రయిస్తున్నారు.

### కొన్ని సంఘటనలు




బంగ్లాదేశ్‌లోని పేదంటి బాలిక (15)కు ఉపాధి కల్పిస్తామని బ్రోకర్స్ తీసుకొచ్చి వ్యభిచార బంగ్లాకు రూ.20 వేలకు విక్రయించారు. పోలీసులు బాలికకు విముక్తి కల్పించారు. ఆమె ఇచ్చిన సమాచారంతో మరో 20 మంది బంగ్లా బాలికల జాడ కోసం వెతుకుతున్నారు.ఓ మహిళ భారత పర్యటన ఆశచూపి బంగ్లా నుంచి నగరానికి ఓ బాలికను తీసుకొచ్చింది. బండ్లగూడలోని వ్యభిచార గృహానికి అప్పగించింది. అయితే ఆ బాలిక రెండు రోజుల్లో ఆరుగురి చేతులు మారినట్లు గుర్తించారు.
పహాడీ షరీఫ్, ఛత్రినాకలోని వ్యభిచార కేంద్రాలపై దాడి చేసిన పోలీసులు 9 మంది బంగ్లా యువతులను రక్షించారు.ఈసీఐఎస్ క్రాస్‌రోడ్డులోని ఓ వ్యభిచార కేంద్రంపై దాడి చేసి బంగ్లా దంపతులను అరెస్ట్ చేశారు. వీరి చెర నుంచి 17 ఏళ్ల బంగ్లాదేశ్ బాలికను రక్షించారు.ఫిబ్రవరిలో 20 మంది విదేశీ యువతులను కాపాడారు. 16 మంది మానవ అక్రమ రవాణాదారులు, వ్యభిచార నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు.ఎక్కడా అనుమానం రాకుండా : ఏజెంట్లు తమ ఆచూకీ తెలియకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. విటుల నుంచి సందేశం అందగానే అమ్మాయిల ఫొటోలను వాట్సప్‌లో పంపించి అందానికి తగినట్టుగా రేటు ఫిక్స్? చేస్తారు. కొంతమందిని నియమించుకొని పోలీసు వాహనాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికల గురించి ముందుగానే తెలుసుకొని తప్పించుకునేందుకు సహకరిస్తున్నారు.

## నయూమ్ కుటుంబానికి బి ఆర్ ఎస్ ఆర్థిక సాయం

**టీ మీడియా ,ఆగస్టు 12 ,పెబ్బేరు** :పెబ్బేరు12వ వార్డుకు చెందిన ఎండి నయూమ్ అనారోగ్యంతో కన్నుమూశారు ఇందుకుగాను వాళ్ళ కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన బి ఆర్ ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులువి దిలీప్ కుమార్ రెడ్డి తను వ్యక్తిగతంగా దహన సంస్కార ఖర్చులు నిమిత్తం అక్షరాల నాలుగు వేలు, 4000 రూపాయలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అందజేశారు ఇందులో పాల్గొన్నవారు ఎండి



మజీద్.యల్లయ్య జానీ నిజాముద్దీన్ ముస్తాక్ కాజా రహీం లతీఫ్ వాజిద్, అభి బు హరిబాబు అలిబాబు బషీర్ ఉస్మాన్ ఖదీర్ బాసిత్ పాల్గొన్నారు ఇందుకుగాను! వాళ్ళ కుటుంబ సభ్యులుధన్యవాదాలుతెలియజేశారు.

## హెయిర్ కటింగ్ షాపులకు వృత్తి పన్ను లైసెన్స్ మినహాయింపు

**టీ మీడియా, ఆగస్టు 12, పెబ్బేరు:**పెబ్బేరుహెయిర్ కటింగ్ షాప్ లకు వృత్తి పన్ను (ట్రేడ్ లైసెన్స్) మినహాయింపు గురించి మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని హెయిర్ కటింగ్ షాపులకు ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బంది ఒత్తిడి తెస్తున్నారని నాయి బ్రాహ్మణ సేవా సంఘం



అధ్యక్షులు బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు రమణ, కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తెచ్చారు, సమస్యను కమిషనర్ సానుకూలంగా స్పందించకపోతే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని , కమిషనర్ కలిసి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నారాయణదాసు బాలకృష్ణ ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ కి హెయిర్ కటింగ్ సెలూన్లకు వృత్తి పన్ను (ట్రేడ్ లైసెన్స్) మినహాయింపు, వృత్తి పన్ను రద్దు గురించి గత ప్రభుత్వాలు జీవోలు ఇచ్చాయి అని జీవో కాపీలు జత చేసి పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి కొన్ని ప్రత్యేకమైన కుల వృత్తుల వారికి వృత్తి పన్ను లేదు ట్రేడ్ లైసెన్స్ సెక్షన్ 37 ,1987, ప్రకారం మినహాయింపు ఉన్న మాట వాస్తవమే అని, సానుకూలంగా స్పందించారు, కావున హెయిర్ కటింగ్ సెలూన్లకు మాత్రం వృత్తి పన్ను (ట్రేడ్ లైసెన్స్) అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమణ, నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నారాయణదాసు బాలకృష్ణ, సదుర్ల శంకర్, పరమేష్,పాల్గొన్నారు.

## ఘాట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

**టీ మీడియా,ఆగస్టు 12, రామగుండం ప్రతినిధి** :రామగిరి మండలంలోని,ముస్త్యాల గ్రామ శివారులో గల గోదావరి వద్ద పుష్కర ఘాట్ నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలి అని ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు, అర్జీ 1జీఎం.లలిత్ కుమార్ ను కోరారు.ముస్త్యాల గ్రామ సమీపంలో పుష్కర ఘాట్ టెండర్ కోసం ఆర్జి 1 జీఎం ను మంగళవారం రామగిరి లావణ్య



నాగరాజు వినతిపత్రం ఇవ్వడమైనది.ముస్త్యాల గ్రామానికి చెందిన పుష్కర ఘాట్ పనులకోసం గత మూడు నెలల క్రితం ముస్త్యాల గ్రామానికి పుష్కర ఘాట్ కోసం కలవగా సివిల్ డిపార్ట్ మెంట్ వాళ్లను పంపి ఎస్టిమేషన్ చేయడం జరిగింద అని లావణ్య పేర్కొన్నారు.పుష్కర ఘాట్ పనులు ఇప్పటి కి మొదలు పెట్టలేదు,కావున పుష్కర ఘాట్ పనులు మొదలు పెట్టాలని జీఎం లలిత్ కుమార్ ను కోరారు.జి ఏం సానుకూలంగా స్పందించి ఎస్టిమేషన్ చేసి కొత్తగూడెం కు టెండర్ కోసం పంపామని కొత్తగూడెం నుండి ఫైలు తిరిగి రాగానే పనులు మొదలు పెట్టడం జరుగుతుందని జీ ఏం లలిత్ కుమార్ చెప్పారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి,కొండ్రా అంజయ్య పాల్గొన్నారు.

## మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శ

**టీ మీడియా ,ఆగస్టు 12 ,ఓదెల:** సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామంలో ఇటీవల మరణించిన కదారి నరసింహారెడ్డిమరణించారు. వారి కుటుంబాన్నివరామర్శించిన పెద్దపల్లి బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పుష్ప, లత, లక్ష్మి, సునీత ,తదితరులు పాల్గొన్నారు.



## లైఫ్ లాంగ్ లర్నింగ్

**టీ మీడియా, ఆగస్టు12, ఆత్మకూర్** :వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షర జ్యోతి లైఫ్ లాంగ్ లెర్నింగ్ ( ఎల్ ఎల్ ఎల్) కార్యక్రమంను జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ పాఠశాల, ఆత్మకూరులో విజయవంతంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మాధవ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల విద్యా అధికారి బాలరాజ్ , పాఠశాల



ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య , ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ రహమతుల్లా , ఎన్నారైఫోరమ్ సమన్వయకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమాన్ని వందేమాతరం ఫౌండేషన్ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీ బాలకృష్ణ , పాఠశాల సమన్వయకర్త శ్రీమతి కావేరి సమర్థవంతంగా సమన్వయం చేశారుఈ సందర్భంగా ముఖ్య అతిథి మాధవ రెడ్డి మాట్లాడుతూ విద్య, జీవిత నైపుణ్యాలు, విలువల ఆధారిత బోధన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. అక్షర జ్యోతి ఎల్ ఎల్ ఎల్ కార్యక్రమం విద్యతో పాటు సాంస్కృతిక మరియు జీవిత నైపుణ్యాలను పెంపొందించే వాతావరణాన్ని సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకుంది.కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లన్న ఆలయ హుండీల లెక్కింపు

**మీడియా ,ఆగస్టు 12, ఓదెల :** పెద్దపల్లి జిల్లా ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం హుండీలను మంగళవారం లెక్కింపు జరిపారు. హుండీలలో రూపాయలు 32,25,578 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి పి. సత్యనారాయణ, ఆలయ ఈవో సదయ్య, అర్చకులు, దేవాలయ సిబ్బంది, బ్యాంకు ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, శ్రీ వల్లి సేవా సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది.



# లక్షలు ఇచ్చి కూలి పనులు

### విదేశీ ఉద్యోగాల పేరిట మోసాలు

**టి మీడియా, ఆగస్టు 12, సిద్దిపేట :**సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక మండలం ఒకప్పుడు వ్యవసాయానికి, చేనేతకు పేరు గాంచింది. ఇప్పుడు ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి అక్కడ చిక్కుకొని జీవితాలను అతలాకుతలం చేసుకుంటున్న అనేక కుటుంబాల ఆర్తనాదాలు వినిపిస్తున్న ప్రాంతంగా మారుతోంది. పొట్ట చేత పట్టుకొని దేశం కానీ దేశం వెళ్లిన యువకులు కొందరు ఏజెంట్ల మోసాలకు బలవుతున్నారు.దుబ్బాక, అక్బర్? పేట భూంపల్లి మండలాలకు చెందిన తొమ్మిది మంది యువకులను కెనడాలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పిన ఓ నకిలీ ఏజెంటూ మాటలు విన్నారు. అందుకు బాగా ఖర్చవుతుందని చెప్పారు. మొదటగా రూ.3లక్షలు ఒక్కొక్కరి దగ్గర వసూలు చేశారు. తర్వాత వారిని హైదరాబాద్?లోని మరో ఏజెంట్? దగ్గరకు తీసుకెళ్లి మళ్లీ డబ్బులు తీసుకున్నారు.దుబ్బాక మండలం పోతారం గ్రామానికి చెందిన నలుగురు యువకులను విదేశాల్లో ఉద్యోగం అంటూ డబ్బులు తీసుకున్నాడు. రేపు ప్రయాణం అనగా ముందు రోజు ఫోన్లో నంబర్లు బ్లాక్? చేసి మాయమయ్యాడు.



అదం మండలానికి చెందిన బల్వంతపూర్? గ్రామానికి చెందిన రజనీకాంత్?కు రష్యాలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ముంబయిలో వదిలేశారు. మరొకరు రష్యా బదులు కిర్గిజిస్థాన్?కు తీసుకెళ్లారు. అక్కడ అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడి, ఇటీవలే ఇంటికి వచ్చారు.

"దుబాయ్‌లో సంపాదించి మాకున్న అప్పులు అన్నీ తీర్చేసి కుటుంబానికి మంచి జీవితం ఇవ్వొచ్చు అనుకుని ఆశపడి వెళ్లిన. నకిలీ ఏజెంటు మాటలు నమ్మి రూ.లక్షన్నర అప్పు చేసిన. అక్కడ ఎండలో భవన నిర్మాణాల పనులకు పంపించారు. రోజుకు 12 గంటల పాటు కష్టపడితే అరకొర జీతం ఇస్తుండే. పాస్‌పోర్ట్, వీసా లాగేసుకున్నారు. నరకం అనుభవించిన. కుటుంబ సభ్యులు డబ్బులు పంపిస్తే వాటితో మనదేశ దౌత్య కార్యాలయ అధికారులను సంప్రదించి తిరిగి ఇంటికి వచ్చిన. మళ్లీ జన్మించాననిపిస్తోంది." – అనిల్, దుబ్బాక

### స్వదేశానికి తిరిగొచ్చిన రజనీకాంత్?

రష్యా దేశం కాకుండా మరో దేశం కిర్గిజిస్థాన్‌కు వెళ్లి అవస్థలు పడ్డ బల్వంతాపూర్ యువకుడు సొదు రజనీకాంత్ ఎట్టకేలకు ఆదివారం స్వగ్రామానికి చేరుకున్నాడు. అప్పటికే ఆరోగ్యం బాలేక ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న అతన్ని కచ్చితంగా బయల్దేరాలని నమ్మించాడు ఏజెంట్?. అక్కడి నిర్మాణ కంపెనీలో చెప్పిన సెంట్రింగ్ పని కాకుండా, స్టీల్ రాడ్లు, సిమెంట్ సంచులు మోసే కూలీగా చేరడంతో అనారోగ్యం బారిన పడ్డాడు. ఇండియాకు తిరిగి వెళతానని చెప్పినా వారు వినలేదు. ఆరోగ్యం బాలేక ఏం చేయాలో తెలియక నరకయాతన అనుభవించాడు. రూ.70 వేలు చెల్లిస్తేనే పాస్‌పోర్టు, వీసా తిరిగి ఇస్తామని అక్కడి కంపెనీ ప్రతినిధులు చెప్పారు.

### గొలుసు తాకట్టి పెట్టి మరీ

తల్లి వరవ్వ తన బంగారు గొలుసు తాకట్టు పెట్టి, డబ్బు తెచ్చి కంపెనీ ప్రతినిధులకు, కుమారుడి విమాన టికెట్టుకు ఈ నెల 8న పంపించారు. తిరిగి ఇచ్చిన పాస్‌పోర్టు, వీసాతో శనివారం కిర్గిస్థాన్ నుంచి కజకిస్థాన్‌కు కారులో వచ్చి, అక్కడి నుంచి విమానంలో మస్కట్ మీదుగా గత ఆదివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం చేరారు. అనంతరం రజనీకాంత్? ఇంటికి చేరాడు. ఏజెంట్లు తీసుకున్న రూ.2 లక్షలను తిరిగి ఇప్పించాలని కుటుంబ సభ్యులు పోలీసులను వేడుకుంటున్నారు.

## ఖైదీలను వెంటనే విడుదల చేయాలి

### -రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు

**టీ మీడియా, ఆగస్టు 12,ఢిల్లీ బ్యూరో :** వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిర్ణీత శిక్ష వ్యవధిని పూర్తి చేసుకున్న ఖైదీలను వెంటనే విడిచిపెట్టాలని మంగళవారం పేర్కొంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. శిక్షాకాలం పూర్తి చేసుకున్న ఖైదీలు ఇంకా జైల్లోనే ఉండటంపై సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే వైఖరి కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తాడని జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది.




2002లో ఢిల్లీలో నితీశ్ కటారా అనే వ్యాపారవేత్త హత్య కేసులో దోషిగా తేలిన సుఖ్‌దేవ్ పెహెల్వాన్‌కు ఈ ఏడాది మార్చితో శిక్షాకాలం పూర్తైంది. అయితే శిక్షాకాలం పూర్తికావడంతో తనను విడుదల చేయాలంటూ పెహెల్వాన్ సుప్రీంను ఆశ్రయించాడు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు, ఆయనతో సహా నిర్ణీత జైలు శిక్ష పూర్తైన దోషులను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, తాజా తీర్పు కాపీలను అన్ని రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీని సుప్రీం ఆదేశించింది.

### ఇది ఎలాంటి ప్రవర్తన?- సుప్రీం ఆగ్రహం

ఈ ఏడాది మార్చిలో తన 20 ఏళ్ల శిక్షాకాలం పూర్తి అయ్యిందని పెహల్వాన్? సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ విషయంపై తదుపరి నిర్ణయం తీసుకునే వరకు ఆయన్ని మూడు నెలల పాటు తాత్కాలికంగా విడుదల చేసింది. అయితే జులై 29న సుప్రీం కోర్టు ఆయన్ని విడుదలకు చేయాలని ఆదేశించింది. కానీ శిక్షా సమీక్షా బోర్డు ఆయన్ని ప్రవర్తనను కారణంగా చూపుతూ అడ్డుకుంది. దీంతో ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ "ఇది ఎలాంటి ప్రవర్తన?" అని ప్రశ్నించింది.ఇదిలా ఉండగా ఢిల్లీ ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ అర్చన పాఠక్ దవే వాదిస్తూ, 20 ఏళ్ల జైలు శిక్ష పూర్తైన తర్వాతనే అతను విడుదలకు అర్హుడని పేర్కొన్నారు. జీవితఖైదు శిక్ష కొనసాగుతుందని తెలిపారు. అయితే పెహల్వాన్ తరఫున సీనియర్ అడ్వొకేట్ సిద్ధార్థ్ మృదుల్ వాదిస్తూ, కోర్టు విధించిన శిక్ష గడువు మార్చి 9తో ముగిసిందని, దాని తర్వాత ఖైదీని జైలులో ఉంచడం చట్ట విరుద్ధమని అన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం వార్షికోత్సవం

**టీ మీడియా, ఆగస్టు 12, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో శ్రీ లక్ష్మి గణపతి దేవాలయమును నిర్మించి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఆర్కెపి సింగరేణి ఏరియా ఆసుపత్రి సిబ్బంది అధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఉదయం నుండి ఆలయంలోపూజారులుఅంబప్రసాద్, చక్రవర్తి, సూరజ్, శ్రీకాంత్లులక్ష్మీగణపతి హోమం, సుదర్శనహోమం, నవగ్రహహోమం,



రుద్రహోమం, త్రయంబకహోమం, పూర్ణాహుతిహోమంలతోపాటు,లక్ష్మీగణపతి ,ఆంజనేయ,సుబ్రమణ్యం స్వామి అభిషేకాలు వంటిప్రత్యేకపూజలను చేయడంజరిగింది. అనంతరంఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో మేకల రాజయ్య, బాబురావ్,శ్రీనివాస్,జమదగ్ని, రఘు,రమేష్,మహేష్,వైద్య సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా..యాత్ర

**టీ మీడియా,ఆగస్టు 12,రామగుండం ప్రతినిధి:**జనగామ మండలంలో, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ యాత్రలో మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.దేశభక్తి గీతాలు,జాతీయ జెండాలతో ఈ యాత్రకు



ప్రత్యేక ఆకర్షణ లభించింది.ఈ సందర్భంలో జక్కుల నరహరి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బి సి రిజర్వేషన్ బిల్లును నిజమైన బి సి వర్గాలకు అన్యాయం చేయకుండా,వారికి సరైన న్యాయం జరిగే విధంగా అమలు చేస్తే,భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆ బిల్లును తప్పక ఆమోదం పొందేలా చేస్తుంది. అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ మండలం నాయకులు మచ్చ విశ్వాస్, బండారి శ్యామ్,ఇరువురాల శివకుమార్,పంగ రవి, ఓంకార్,భరత్, గుండబోయిన పృథ్వీరాజ్, కొమురవెల్లి విశ్వనాథ్,బియ్యాల మహేందర్,బూడిద హర్ష,రాదండి శ్రీనాథ్,గడ్డం సతీష్,రాదండి శ్రీకాంత్,చిలకల రమేష్,తిరుపతి, అశోక్,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే ను సత్కరించిన టు వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్

**టీ మీడియా,ఆగస్టు 12,రామగుండం ప్రతినిధి:**రామగుండం టు వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్,నూతన కమిటీ,స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో,ఎమ్మెల్యేమక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా మెకానిక్ యూనియన్ కు అండ దండగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి




ఆధ్వర్యంలో,రామగుండం శాసనసభ సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కు ఆగస్టు ఒకటవ తారీఖున యూనియన్ అధ్యక్ష పదవికై నిర్వహించినటువంటి ఎన్నికల గురించి,ఆ తరువాత ఎన్నుకున్న నూతన కమిటీ గురించి చెప్పగా,ఎన్నికైన అధ్యక్షుడిని అభినందిస్తూ,శుభాకాంక్షలు తెలిపి స్వీట్ తినిపించారు. అంతే కాకుండా యూనియన్ కు నా నుంచి మీకు ఎలాంటి సహాయ సహకారాలై నా తప్పకుండా ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో హాజరైన వారిలో ముఖ్యఅతిథి గణేష్,అధ్యక్షులు రెడ్డి రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శి మాతంగి శివరాజ్,వైస్ ప్రెసిడెంట్ జాఫర్,కుమార్, కోశాధికారి సంజీవరెడ్డి,సమిరెడ్డి సత్యం,గోలి రమేష్,లక్ష్మణ్,రాజు, మనోహర్,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులు

**-అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి**

**టీ మీడియా, ఆగస్టు 12, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి మంత్రిశ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి ని మంజూరు చేయించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ గాజులరామారం వాసులు లాకోటి విజేందర్ కి రూ -60,000/-, ముహమ్మద్ ఇలియాస్ కి రూ 18,500/-, యాస్మిన్ సుల్తానా కి రూ . 20,000/-, 130 డివిజన్ అంజి రెడ్డి బస్తి వాసులు తెల్ల రామకృష్ణ కి రూ . 27,000/-, 132 డివిజన్ రంగారెడ్డి వాసులు కావడి బల్ రెడ్డి కి రూ . 30,000/- మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాలకు నగరం బంగారు బాట.

**- ఎమ్మెల్యేఎం. ఎస్ రాజ్ ఠాకూర్**

**టీ మీడియా,ఆగస్టు 12,రామగుండం ప్రతినిధి** :భవిష్యత్ తరాలకు రామగుండం నగర%శీ% బంగారు బాట అవుతుందని స్థానిక శాసన సభ్యులు ఎం. ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు.టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 10.00 లక్షల అంచనా వ్యయంతో సప్తగిరి కాలనీ లో,రూ 12.00 లక్షల అంచనా వ్యయంతో ఖాజీపల్లి లో నిర్మాణం



చేపట్టనున్న సి సి రోడ్డు,యు జి డి నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె,అరుణ శ్రీ తో కలిసి,మంగళ వారం ఆయన భూమి పూజ చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...రామగుండం నగరంలో గణనీయమైన మార్పు కనిపిస్తుందని అన్నారు.నగరంలో అన్ని కాలనీలలో రోడ్లు,డ్రైనేజీలు,మంచినీరు,వీధి దీపాలు సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు.అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు.గతంలో సప్తగిరి కాలనీ వరద మయమైనప్పుడు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన వెంటనే వరద నీటి కాలువ తో పాటు,రోడ్డు సౌకర్యం అందుబాటులోకి తీసుకు వచ్చామని అన్నారు.సప్తగిరి కాలనీకి కి ఇక వరద ముప్పు ఉండదని అన్నారు.భూములు తీసుకున్న ఎన్ టి పి సి సంస్థ తో పాటు గత పాలకుల నిర్లక్ష్యానికి గురయిన ఖాజీపల్లి ని ఇప్పుడు అభివృద్ధి పథం లోకి తీసుకువచ్చామని అన్నారు.చీకట్లో మగ్గుతున్న ఈ ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్,వీధి దీపాల ను ఏర్పాటు చేసి కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు.అభివృద్ధి పనులన్నీ అధికారుల పర్యవేక్షణలో నాణ్యతగా జరుగుతున్నాయని అన్నారుఈ కార్యక్రమాల్లో తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తాఫా,కొలిపాక సుజాత,నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజా జమీల్ అహ్మద్,ఎఇలు మీర్,చంద్ర మౌళి,పలువురు నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.




## వందరోజుల కార్యచరణ కార్యక్రమాలు

**టీ మీడియా,ఆగస్టు 12,రామగుండం ప్రతినిధి:**వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా,రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మంగళ వారం ఎల్ బి.నగర్ లో పెద్ద కాలువలో పూడిక తీశారు,పరశురామ్ నగర్ లో ప్రజా మరుగు దొడ్డి పరిశుభ్రం చేశారు.అదనపు గదులు నిర్మించిన ఇండ్లు,కొత్త భవనాలను రెవెన్యూ విభాగం సిబ్బంది గుర్తించి ఆస్తి పన్ను మధింపు చేయడంలో భాగంగా కొలతలు తీసుకున్నారు.డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఈ కార్యక్రమాన్ని, పర్యవేక్షించగా రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ రావు,ఖాజా,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,వార్డు అధికారులు,సానిటరీ జవాన్లు,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**టి మీడియా, ఆగస్టు 12,పెద్దపల్లి బ్యూరో:** పెద్దపల్లి జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పని తీరుపై కలెక్టర్ సమీక్షించారు. సీసీ రోడ్లు, ప్రభుత్వ దవాఖానలు, సబ్



సెంటర్ల నిర్మాణం, మర్మమతు పనుల పురోగతిపై ఆరా తీశారు.హెల్త్‌సెంటర్స్?మరమ్మతు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మతులు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హస్టల్స్??మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేశామని, ఆ నిధులను వినియోగించుకుంచుకోవాలని సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ గిరీష్ బాబు, సీపీవో రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై నాటు వేసి సిపిఎం నిరసన



**టీ మీడియా,ఆగస్టు 12,బచ్చన్నపేట :** సంవత్సరాల తరబడి గుంతలమయంగా ప్రమాదాలు జరుగుతున్న రోడ్డును మరమ్మతులు చేయడంలో సంబంధిత అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ అన్నారు. మంగళవారం సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి కొడవటూరు కమాన్ వరకు గుంతలమయమైన రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ బచ్చన్నపేట మండల కేంద్రంలోని రోడ్డు యాదాద్రి భువనగిరి జిల్లా సిద్దిపేట జిల్లా జనగామ జిల్లాలను కలుపుతూ ఉన్న రోడ్ల పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. రోడ్లు సరిగా లేక అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వర్షాలకు ధ్వంసమైన నేషనల్ హైవే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలన్నారు. లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల నాయకులు రామగళ్ళ అశోక్, సమ్మయ్య, మురళి, శోభ, సుధాకర్, మైబెల్లి భాస్కర్, కిష్టయ్య చారి, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు

## వరంగల్‌లో కుండపోత వర్షం..

**-స్తంభించిన జనజీవనం**



**టీ మీడియా,ఆగస్టు 12,ఖిలావరంగల్:** వరంగల్ జిల్లా వ్యాప్తంగా వాన దంచికొట్టింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. నగరంలోని చెరువులు, కుంటలు పొంగిపొర్లడంతో వరద నీరు ఇళ్లను ముంచెత్తింది. పలు మండలాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. అత్యధికంగా సంగెం మండలంలో 178.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. అలాగే ఖిలావరంగల్‌లో 155.0 మి.మీ., వరంగల్‌లో 148.8 మి.మీ., వర్ధన్నపేటలో 125.4 మి.మీ., ఖానాపూర్‌లో 108.8 మి.మీ. అతి భారీ వర్షం కురిసింది. వర్షపాతం నమోదైంది. అలాగే గీసుగొండలో 90.4 మి.మీ, దుగ్గొండిలో 84.2 మి.మీ, నల్లబెల్లిలో 66.4 మి.మీ, నర్సంపేటలో 86.4 మి.మీ, చెన్నారావుపేటలో 85.4 మి.మీ, రాయపర్తిలో 90.8 మి.మీ, పర్వతగిరిలో 88.6 మి.మీ, నెక్కొండలో 82.4 మి.మీ భారీ వర్షం నమోదైనట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. జిల్లా మొత్తం సగటు వర్షపాతం 107.0 మి.మీగా నమోదైంది.




## ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు.

**-విద్యార్థులకు అండ ఏఐఎస్ఎఫ్ జెండా**

**టీ మీడియా,ఆగస్టు 12రామగుండం ప్రతినిధి :**అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక మార్కండేయ కాలనీలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్యఅతిథిగా హాజరై శ్వేత–అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ...అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని,స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని,లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదాని,కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని,నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని,పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్,కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు,ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులను విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి నితిలేష్,జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్,రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్,గొడిసెల ప్రణీత్,తడిగొప్పుల సాయి అనుప్,కట్ల అభినయ్, రౌతు విదిష,తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీ చిక్కిన సర్వేయర్

**-టి మీడియా, ఆగస్టు 12,పెద్దపల్లి బ్యూరో :** పెద్దపల్లి జిల్లాలో మరో అవినీతి చేపను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పెద్దపల్లికి చెందిన ఓ రైతు నుంచి భూమి సర్వే చేసిన రిపోర్టు ఇవ్వడానికి సర్వేయర్ లంచం డిమాండ్ చేశాడు. అందుకు సదరు రైతు కొంత మొత్తం ఇచ్చేందుకు చేసుకున్న ఒప్పందంలో భాగంగా పదివేల రూపాయలు ప్రైవేట్ సర్వేయర్ ఎస్ రాజేందర్ రెడ్డి ద్వారా మండల సర్వేయర్ అకౌంటఖరే బదిలీ చేయగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న సర్వేయర్ పెండ్యాల సునీల్ ఫోన్ పే ద్వారా రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా బుధవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు విచారణ చేపడుతున్నారు. నాగార్జున రెడ్డి అనే రైతు భూమి సర్వే చేసి పంచానమా ఇవ్వడానికి 10 వేలు సర్వేయర్ సునీల్ డిమాండ్ చేయగా సదరు రైతు ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు సర్వేయర్ సునీల్ అకౌంట్ ఫోన్ పే ద్వారా 10000 రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేయడంతో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ సునీల్ తో పాటు ప్రైవేటు సర్వేయర్ రాజేందర్ రెడ్డిలను విచారించిన అనంతరం ఏసీబి కోర్టుకు తరలించనున్నట్లు కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.

# ప్రభుత్వ కళాశాలల్లో చేరిక

## కార్పొరేట్ కాలేజీల్లో చదువులు




**టి మీడియా, ఆగస్టు 12,జగిత్యాల:** శ్రీశైలం (పేరు మార్పు) చురుకైన విద్యార్థి. కరీంనగర్‌లోని ఓ కార్పొరేట్ స్కూల్‌లో పదో తరగతి చదివి.. 9 జీపీఏ సాధించాడు. అతని తండ్రి వ్యాపారవేత్త. ఆంధ్రాకు చెందిన ఓ ప్రముఖుడు యజమానిగా ఉన్న హైదరాబాద్‌లోని జూనియర్ కాలేజీలో హృషికేశ్ చదువుతున్నాడు. ఇంటర్ పరీక్షలు జరుగుతున్నప్పుడు హృషికేశ్ కరీంనగర్‌కు చేరుకున్నాడు. పొద్దున్నే పరీక్షకు వెళ్లి.. మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. ఇదంతా చూసి బంధువులు, స్నేహితులు ఆశ్చర్యపోయారు. అదేంటని అడగ్గా.. చదివేది హైదరాబాద్‌లోని ప్రైవేటు కాలేజీలోనే అయినా.. అడ్మిషన్ మాత్రం లోకల్ గవర్నమెంట్ కాలేజీలో అని తల్లిదండ్రులు తెలిపారు. ఈ దందా జోరుగా నడుస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ఇతర విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులకు నీట్, ఎంసెట్ తర్వాత ప్రైవేట్ కాలేజీల్లోని కన్వీనర్ కోటాలో సీటు పొందితే, ఫీజు మొత్తాన్ని ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేస్తుంది. ప్రభుత్వ కాలేజీలో చదివిన బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఒక్క రూపాయి ఫీజు చెల్లించకుండానే మెడిసిన్, ఇంజినీరింగ్, ఇతర సాంకేతిక కోర్సులను చదువుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లోని జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులకు అగ్రికల్చర్ బీఎస్సీ ప్రవేశాల్లో కూడా 15శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది. ప్రభుత్వ కాలేజీల్లో చదువుకున్న విద్యార్థులకు అవకాశాలు మెరుగ్గా ఉండడంతో తల్లిదండ్రులు, ప్రభుత్వ కాలేజీల ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు, కార్పొరేట్ కాలేజీల యజమానులు కలిసి అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్ తీసుకుని, ప్రైవేటు కాలేజీలో చదువులు కొనసాగిస్తున్నారు. పరీక్షలు మాత్రం ప్రభుత్వ కాలేజీలోనే రాస్తున్నారు. అడ్మిషన్, హాజరు విషయంలో ప్రభుత్వ కాలేజీల ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు సహకరిస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు, స్టాఫ్ సభ్యులతో కార్పొరేట్ కాలేజీ వర్గాలు సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నట్టు తెలుస్తున్నది.

### ఇంటర్ బోర్డు దృష్టి పెట్టాలి

అడ్మిషన్లతో పాటు మరో దందా కూడా జోరుగా నడుస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రభుత్వ కాలేజీల ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు, ఇంటర్మీడియట్‌లోని కీలకమైన సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు, జవాబులతో మోనోగ్రాఫ్స్‌ను రూపొందించి ప్రింట్ చేయిస్తున్నారు. ఈ నోట్స్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కాలేజీల్లోని విద్యార్థులకు విక్రయించే పనిని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు భుజానికి ఎత్తుకున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 20నుంచి 30 మంది నోట్స్‌ను విక్రయిస్తున్నారని ప్రభుత్వ లెక్చరర్లే చెప్తున్నారు. కార్పొరేట్ కాలేజీల యజమానుల నుంచి ప్రభుత్వ ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లకు ముడుపులు, నజరానాలు ముడుతున్నట్టు పేర్కొంటున్నారు. ఈనెల 31తో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు గడువు ముగుస్తున్నందున ఫేక్ అడ్మిషన్లపై ఇంటర్ బోర్డు దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## బీసీ గర్జన సభను

# మరోసారి వాయిదా

**టీ మీడియా ,ఆగస్టు 12 ,హైదరాబాద్:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కథన భేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు.

ఈ క్రమంలో ఈ కథన భేరి సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ కథనభేరి సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. అసలు అయితే ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కథన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తొలుత నిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది.



## రైతుల శ్రేయస్సే ధ్యేయంగా సహకార సంఘాలు

**ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డి**



**మీడియా ,ఆగస్టు 12, తుర్కయంజాల్ :** రైతుల శ్రేయస్సే ధ్యేయంగా సహకార సంఘాలు పని చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి కొహెడలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘానికి కేటాయించిన భూమిలో నిర్మించిన గోదాములను మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా సహకార సంఘాలు పని చేయాలని సూచించారు. గోదాముల ద్వారా రైతులు తమ పంట ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకోవడంతో పాటుగా నాణ్యమైన ధరలకు పంట ఉత్పత్తులను అమ్ముకునే అవకాశం ఉంటుదని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు సంజివరెడ్డి, యాదగిరి, కృష్ణారెడ్డి, స్వప్న, చెక్క లక్ష్మమ్మ, శీలం లక్ష్మమ్మ, సంఘం సీఈఓ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధి కి నిధులు మంజూరు

**-చేసినమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**టీ మీడియా, ఆగస్టు 12,ఎండపల్లి:**మండల కేంద్రం, అభివృద్ధి కొరకు ఎండపల్లి గ్రామానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 10,లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎండి బషీర్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని కలిసి గ్రామ అభివృద్ధి కొరకు మాట్లాడుతూ ఎండపల్లి గ్రామంలో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని,ఇందిరమ్మ ఇండ్లు మరికొన్ని కావాలని ఇండ్లు లేని నిరుపేదలు చాలామంది వున్నారు అని వారికోసం సాంక్షన్ చేయవలసిందని కోరగా సానుకూలంగా స్పందించి. 50,ఇందిరమ్మ ఇండ్లు,2 సీసీ రోడ్ల కు నిధులు మంజూరు చేసారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ.గ్రామ అభివృద్ధి కొరకు అడిగిన వెంటనే స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక కృత్జతలు తెలిపారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

**-హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని మృతి**

**టీ మీడియా ,ఆగస్టు 12 ,హైదరాబాద్:**



అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ నగరానికి చెందిన ఓ విద్యార్థినిప్రాణాలు కోల్పోయింది. విద్యార్థినిని గండిమైసమ్మ ప్రాంతంలోని బాలాజీ నగర్‌కు చెందిన శ్రీను వర్మ కుమార్తె శ్రీజ వర్మ (23)గా గుర్తించారు. శ్రీజ ఉన్నత చదువుల కోసం కొంతకాలం క్రితమే అమెరికాకు వెళ్లింది. అక్కడ చికాగో లో నివసిస్తోంది. సోమవారం రాత్రి తాను ఉంటున్న అపార్ట్‌మెంట్ నుంచి దగ్గర్లోని రెస్టారెంట్‌కు డిన్నర్ చేసేందుకు నడుచుకుంటూ వెళ్లింది. ఈ క్రమంలో ఓ ట్రక్కు శ్రీజను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీజ.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సిద్దిపేట జిల్లాకు చెందిన శ్రీను వర్మ ఫ్యామిలి కొంతకాలం కిందటే హైదరాబాద్‌కు షిఫ్ట్ అయినట్లు తెలిసింది. శ్రీను వర్మ డ్రైవర్‌గా పనిచేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు. పై చదువులకని వెళ్లిన తన కుమార్తె ఇలా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. కాగా, శ్రీను వర్మ చిన్న కుమార్తె శ్రేయా వర్మ సైతం ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లినట్లు బంధువులు తెలిపారు.

## ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

**-కలెక్టర్ సంతోష్ ఆదేశాలు**




**టి మీడియా, ఆగస్టు 12,జోగులాంబ గద్వాల :** రాబోయే రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు . మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా ఎస్పీ తో కలిసి తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాల వల్ల నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా శిథిలావస్థలో ఉన్న గృహాలు, పాఠశాలలను గుర్తించి అందులో ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. ఈనెల 16, 17 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, మండల స్థాయి టీంలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అధికారులు సెలవులో వెళ్లకుండా హెడ్ క్వార్టర్స్ లోనే ఉంటూ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వర్షాల వల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధుల పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ రహీముద్దీన్, జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, జిల్లా విద్యాధికారి సిద్ధప్ప, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వివిధ శాఖల అధికారులు , తహసీల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్



**టి మీడియా, ఆగస్టు 12,మంచిర్యాలబ్యూరో :** జిల్లాలో ఏసీబీకి మరో అవినీతి చేప చిక్కింది . రూ.6 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ మధు వెల్లడించారు. మంచిర్యాలలో ఏసీబీ ట్రాప్.. రూ.6 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్మంచిర్యాల అర్బన్ : మంచిర్యాల జిల్లాలో ఏసీబీకి మరో అవినీతి చేప చిక్కింది . ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకారం .. కోటపల్లి మండలం అంగరాజుపల్లి పీహెచ్‌సీలో ఇన్‌చార్జి జూనియర్ అసిస్టెంట్‌గావిధులు నిర్వహిస్తున్న గడియారం శ్రీనివాస్ అనే వ్యక్తి అదే శాఖలో పని చేస్తున్న వ్యక్తి కి సంబంధించిన డీఏనిధుల విడుదల గురించి రూ.6 వేలను లంచంగా డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి పిర్యాదు మేరకు మంచిర్యాల పట్టణంలో బొమ్మరిల్లు హోటల్ వద్ద రూ.6 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న అధికారులు లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు లేదా వాట్సప్ నంబర్ 9440446106 సమాచారం అందించాలన్నారు.



## క్రీడా ప్రాంగణాలను పరిశీలించిన మంత్రి

**టీ మీడియా, ఆగస్టు 12 ,ఆత్మకూర్ :**వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్థానిక ఆత్మకూరులో గల మినీ స్టేడియంలో క్రీడా శాఖ మంత్రి అయిన డాక్టర్ వాకిటి శ్రీహరి తెలంగాణ స్పోర్ట్స్ ఎండీ సోనీ బాలాదేవి అలాగే సాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించబోయే ఇండోర్ స్టేడియం కు సంబంధించి కట్టబోయే స్థలమును పరిశీలించారు. అదే విధంగా శిథిల వ్యవస్థకు చేరిన ఆత్మకూర్ మినీ స్టేడియం కు సంబంధించి దానిలోని లోపాలను దయచేసి స్టేడియం బాగు నిమిత్తం ఐదు కోట్ల ప్రపోజలను తయారు చేయమని సంబంధిత అధికారులకు క్రీడా శాఖ మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహమతుల్లా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేష్, ఆత్మకూరు టౌన్ ప్రెసిడెంట్ నలగొండ శీను ఆత్మకూరూ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ తులసిరాజ్ యాదవ్ అలాగే కాంగ్రెస్ కర్తలు మిని స్టేడియం సీనియర్ క్రీడాకారులు, ఆత్మకూరు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు

## ప్రభుత్వ సిబ్బందికి

# సెలవులు రద్దు

### హైడ్రా అప్రమత్తంగా ఉండాలి

ఆకస్మిక వరదలు వస్తే ఎయిర్ లిఫ్టింగ్‌కు హెలికాప్టర్లు ఉండేలా చూసుకోవాలని, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులకు రేవంత్? రెడ్డి ఆదేశించారు. మొబైల్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్న ఆయన హైదరాబాద్?లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, వరదల ప్రభావంపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ ఆదిశించారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు బయటకు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, స్కూల్స్, కాలేజీలు, ఐటీ సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

**కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం**

జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి, తుమ్మల, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా ముందస్తు చర్యలపై కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, కుమురంభీం, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు భారీ వర్ష సూచనలు ఉన్నాయి. పలు జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలను జారీచేసింది. బుధవారం కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.



బుధవారంయాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాల్లో అతిభారీ వర్షాలు ఉన్నాయని పేర్కొంది. ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. బుధవారం పెద్దపల్లి, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 9 జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీచేసింది. భారీ వర్షాల సూచన నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచించారు

**ఎకో టూరిజం అభివృద్ధి**

అంతకు ముందు రేవంత్? రెడ్డి అటవీశాఖపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, అధికారులు హాజరయ్యారు. ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని, అటవీ, రెవెన్యూ భూముల హద్దులు నిర్ధరించాలని సీఎం అధికారులను ఆదేశించారు. జంతువుల దాడి బాధితులకు వేగంగా పరిహారం అందించాలని, అధికారుల ప్రమోషన్లు, అవార్డులకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అటవీ నిఘా కెమెరాలు ఐసీసీసీకి అనుసంధానం చేయాలని సూచించారు.రెడ్? అలర్ట్ జారీ : బుధవారం కొన్ని జిల్లాల్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, హనుమకొండ, జనగామ, వరంగల్? జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశముందని ఈ ఐదు జిల్లాలకు రెడ్? అలర్ట్? జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్?, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, మేడ్చల్?, రంగారెడ్డి, హైదరాబాద్? జిల్లాలో భారీ వానలు పడతాయని వివరించింది. ఆ 9 జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

**జిల్లాల వారీగా వర్షపాతం ఇలా**

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లో అత్యంత భారీ వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. సోమవారం రాష్ట్రంలోనే అత్యధికంగా నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో 6.6, గుడిపల్లి మండలంలో 6.5, రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తాళ్లపల్లిలో 6.4 సెం.మీ. వర్షం కురిసింది. సంగారెడ్డి, వికారాబాద్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, జనగామ, వరంగల్, నిర్మల్, కరీంనగర్ జిల్లాల్లో పలుచోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. %–

## ఓఆర్ఆర్‌ను కలుపుతూ

# నలుదిశగా మెట్రో

### 2050 నాటికి పూర్తి చేసేలా అధికారుల ప్లానింగ్



మెట్రో అవసరం ఉందన్న నివేదికను సమగ్ర రవాణా ప్రణాళిక సీఎంపీలో హెచ్ఎండీఏ, అసోసియేట్స్?తో కలిసి రూపొందించింది. 30 మార్గాల్లో మెట్రోరైలు విస్తరణ ప్రణాళికలు ఉన్నాయి.

### శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు :

నగరంలో ప్రస్తుతం మూడు మార్గాల్లో 69.2 కి.మీ. మెట్రోరైలు మార్గం ఉంది. 2030 నాటికి ఎనిమిది మార్గాల్లో విస్తరణకు ప్రతిపాదనలు ఉన్నాయి. నగరంలో ట్రాఫిక్ కష్టాలను కొంతవరకు మెట్రో పరిమితం చేసింది. ఇప్పుడు ఆ సమస్య శివారు ప్రాంతాలు ఎదుర్కొంటున్నాయి. ట్రాఫిక్ సమస్యలపై స్టడీ ఆధారంగా దశల వారీగా అవసరమయ్యే మెట్రోరైలు మార్గాలను సీఎంపీలో ప్రతిపాదించారు.

### 2040 నాటికి ఇంతవరకు మెట్రో పొడిగిస్తారు :

మెట్టుగూడ – మల్కాజిగిరి – ఈసీఐఎల్ చౌరస్తా – 8కి.మీ.

పటాన్‌చెరు – ఇస్నాపూర్ – 6కి.మీ.హయత్‌నగర్ – బాటాసింగారం – 15కి.మీ.ఎంజీబీఎస్ – అంబర్‌పేట్– ఉప్పల్ – ఘట్‌కేసర్ బీబీనగర్–35కి.మీ.అమీర్‌పేటఫతేనగర్‌బాలానగర్‌దుండిగల్‌చౌరస్తా–20కి.మీ.లక్డీకాపూల్గచ్చిబౌలి మియాపూర్ బాచుపల్లి 25కి.మీ. ఆరాంఘర్‌రేతిబౌలికి.మీ.ఓఆర్‌ఆర్‌నానక్‌రాంగూడశంషాబాద్‌విమానాశ్రయం–25.4కి.మీ. ఓఆర్‌ఆర్ శంషాబాద్ కూడలిపెద్దఅంబర్‌పేటకూడలి–40కి.మీ.ఓఆర్‌ఆర్‌పెద్దఅంబర్‌పేటమేడ్చల్‌జంక్షన్–45కి.మీ.ఓఆర్‌ఆర్‌మేడ్చల్ పటాన్‌చెరు జంక్షన్–30కి.మీ.ఓఆర్‌ఆర్ పటాన్‌చెరు– నార్సింగి జంక్షన్ – 23కి.మీ.ప్రస్తుతం సిటీలో రోజువారీ అవసరాల కోసం 1.53 కోట్ల ట్రిప్పులు బస్సులు, ఆటోలు, కార్లు, మెట్రోలో ప్రయాణం సాగిస్తున్నారు. 2050 నాటికి 4.2 కోట్లకు ప్రయాణాలు పెరిగే అవకాశం ఉందని నివేదిక సూచించింది. ఇందులో బోయిన్?పల్లి–బాలానగర్? మెట్రో – హైటెక్?సిటీ 14కి.మీ., విప్రో సర్కిల్? – బీహెచ్?ఈఎల్? 11.2కి.మీ, హబ్సిగూడ–నాచారం–చర్లపల్లి–ఓఆర్?ఆర్? ఘట్?కేసర్? 17.7కి.మీ, నానల్?నగర్?–లంగర్?హౌస్?–అప్పా–మొయినాబాద్? 21కి.మీ, మలక్?పేట మెట్రో–ఒవైసీ ఆసుపత్రి 4.5కి.మీ, ఈసీఐఎస్?–కీసర 12.6కి.మీ మార్గాల కోసం ప్రతిపాదనలు ఉన్నాయి.

### విస్తరణకు ప్రయాణికుల ఎదురుచూపులు

మరోవైపు గ్రేటర్? పరిధిలో చాలా వరకు మెట్రోస్టేషన్లలో లాస్ట్?మైల్ కనెక్టివిటీ సమస్య వేధిస్తోంది. ఎల్బీనగర్?, మియాపూర్?, మెట్టుగూడ, హైటెక్? సిటీ, రాయదుర్గం, దుర్గం చెరువు స్టేషన్ల మినహా ఇతర స్టేషన్ల నుంచి గమ్యస్థానాలు చేరుకునేందుకు సదుపాయాలు లేవు. దీంతో ప్రయాణికులు రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నారు. మెట్రో విస్తరణకు వేచి చూస్తున్నారు. తక్కువ సమయంలో గమ్యస్థానాలకు మెట్రో చేర్చుతుంది. దీంతో రద్దీ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసే వారందరూ మెట్రోలోనే వెళ్తుంటారు. ముఖ్యంగా దూరప్రాంతాల్లో పనులు చేసేవారు మెట్రో ఆప్షన్ ఎంచుకుంటున్నారు. అలాంటి వారు కనెక్టివిటీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా విస్తరణ పూర్తయ్యి పూర్తి స్థాయిలో సేవలు అందుబాటులోకి రావాలని ప్రయాణికులు కోరుతున్నారు.



### సింగరేణిలో లాభాల వాటా సాధకుడు కేల్.మహేంద్ర

**టీ మీడియా,ఆగస్టు 12,రామగుండం ప్రతినిధి :**ఆర్ జీవన్ జీడీకే 11 ఇంక్లైన్ లో మంగళవారం కేఎల్. మహేంద్ర 18వ వర్ధంతి కార్యక్రమం అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కామ్రేడ్ గొడిశల నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి సీనియర్ నాయకులు యాకయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ యాస శ్రీనివాస్ పాల్గొని కేఎల్.మహేంద్ర చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి అయిన మాట్లాడుతూ... ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమ్మెల వలన సింగరేణి నష్టాలు వస్తే అని కనుక సమ్మె చేస్తే బొగ్గు గనులు మూసి వేస్తమని చెబితే ఆనాడు కేఎల్.మహేంద్ర సమస్త లాభాలు వస్తే లాభాలలో 10 శాతం వాటా కార్మికులకు ఇస్తామని ఒప్పందం చేసుకొని దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లో లేని లాభాల వాటా అక్కు సాధించిన మహానీయుడు. ఈయన చివరి వరకు 2007 ఆగస్టు 12న తుది శ్వాస వదిలారు నేడు సింగరేణిలో పని చేస్తున్న కార్మికులు అనుభవిస్తున్న లాభాల వాటా కేల్ మహేంద్రా కృషి ఫలితమే అని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ కమిటీ నాయకులు చెప్పాలా భాస్కర్,పొన్నం రంజిత్, గడ్డం బాలకృష్ణ,కత్తుల మల్లేష్,కళ్యాణ,రియాజ్, సాయి కృష్ణారెడ్డి,పెరుగు రాజేష్,మందల కిరణ్, సురేష్,వెంకటేష్,క్రాంతి, రఘు,అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

### ముందస్తు అరెస్టులు



**మీడియా ,ఆగస్టు 12, మధునాపురం:**రాష్ట్రంలో మత ఛాందసవాదులు దుర్మార్గులు హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో గల పెద్దమ్మతల్లి ఆలయాన్ని తొలగించడానికి నిరసిస్తూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమా నికి వెళ్తున్నమదనాపురం బీజేపీ బీజేవైఎం హిందూ వాహిని యువకులని అరెస్టు చేయడం జరిగింది. ఈ ఆక్రమ అరెస్టులు చేసి మా యొక్క ఉద్యమాన్ని ఆపలేరు అన్న విషయాన్ని గుర్తు పెట్టుకొని ఆలయాల మీద దాడులే ఎజెండాగా ముందుకు పోతే అంతకు తగ్గ దీటుతో సమాధానం చెప్పడానికి మేము సిద్ధం అని హెచ్చరికలు జారీ చేస్తూ, ఆక్రమ అరెస్టులు ఆపలేవు మా ఉద్యమాన్ని అని అన్నారు భారతీయ జనతా పార్టీ నాయకులు.

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు నిరసన సెగ



**టి మీడియా, ఆగస్టు 12,సారంగాపూర్:** జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు సొంత పార్టీ నేతల నుంచే నిరసన సెగ తగిలింది. సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో ఎమ్మెల్యే సంజయ్ రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రైతువేదికలో బైఠాయించారు. ఒరిజినల్ కాంగ్రెస్, డూప్లికేట్ కాంగ్రెస్ అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఒరిజనల్ కాంగ్రెస్ అయితే కాంగ్రెస్ కండువాలు వేసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, పోలీసులు కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి అక్కడి నుంచి వెళ్లగొట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంద్రా రాంచందర్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత





**టీ మీడియా,ఆగస్టు 12,రామగుండం ప్రతినిధి:**పెద్దపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యర్యంలో రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు,మత్తు వదులు,వ్యసనాలకు లోను కాకు అనే నినాదంతో సోదర బంధం రాఖీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా,రామగుండం ఎస్.ఐ జి.సంధ్య మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి.స్వర్ణలత మాట్లాడుతూ...నేటి యువత తమ వంతు బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజాన్ని కొరకు కృషి చేయాలని సూచించారు.అదే విధంగా జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ...మహిళ ల హక్కులు,అంగన్వాడీ సేవలు,పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు,సఖి సేవలు,టోల్ ఫ్రీ నెంబర్స్,ఉన్నత విద్యా,లింగ వివక్షత,పొక్స్ చట్టం,బాల సదనం సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. మోహన్,అధ్యాపక బృందం,పోలీసు సిబ్బంది,డిఅడిక్షన్ సిబ్బంది,ఐసిపిఎస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# జస్టిస్ వర్మపై ఆరోపణ

### విచారణకు త్రిసభ్య కమిటీ

- లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా



న్యాయవాది బీవీ ఆచార్య సభ్యులుగా ఉన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన ఆరోపణలపై త్రిసభ్య కమిటీ విచారణ చేయనుంది.

### అప్పటి వరకు పెండింగ్?

జస్టిస్ యశ్వంత్‌వర్మ అభిశంసన తీర్మానంపై 146 మంది ఎంపీలు సంతకం చేయగా, దానిని తాజాగా స్పీకర్ ఆమోదించారు. "తాము ఏర్పరిచిన కమిటీ వీలైనంత త్వరగా తన నివేదిక సమర్పిస్తుందని, అది అందే వరకు ఈ ప్రతిపాదన పెండింగ్?లో ఉంటుంది" అని స్పీకర్ స్పష్టం చేశారు.

### అభిశంసన చేస్తారిలా!

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్? 124 (4) ప్రకారం, ఒక న్యాయమూర్తిని పదవి నుంచి అభిశంసన చేయడానికి వీలుంటుంది. ఇప్పుడు లోక్? సభ ఏర్పాటు చేసి కమిటీకి సాక్ష్యులను పిలిచి, వారిని ప్రశ్నించే అధికారం ఉంటుంది. సదరు కమిటీ సాక్ష్యులను విచారించి, అన్ని అంశాలను పరిశీలించి తన తుది నివేదికను స్పీకర్?కు అందిస్తుంది. స్పీకర్? సదరు నివేదికను సభ ముందు ఉంచుతారు. నివేదిక ప్రకారం, సదరు న్యాయమూర్తి దోషి అని తేలింది అనుకుందాం. అప్పుడు న్యాయమూర్తి అభిశంసనపై ముందుగా ఒక సభలో ఓటింగ్ నిర్వహిస్తారు. అక్కడ అది ఆమోదం పొందితే, రెండో సభలోనూ దానిని ఓటింగ్?కు పెడతారు. నిబంధనల ప్రకారం, న్యాయమూర్తిని అభిశంసించాలంటే– లోక్?సభ, రాజ్యసభ రెండింటిలోనూ, హాజరు అయ్యి ఓటు వేసిన వారిలో కనీసం మూడింట రెండు వంతుల మంది అభిశంసనకు అనుకూలంగా ఓటు వేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం జస్టిస్ వర్మ అభిశంసన విషయంలో అధికార ఎన్?డీఏ ప్రభుత్వంతో పాటు, విపక్షాలు కూడా ఒకే అభిప్రాయాన్ని కలిగి ఉన్నాయి. కనుక అభిశంసన ప్రక్రియ సజావుగా సాగిపోతుందని భావిస్తున్నారు.

### ఇంతకీ ఏం జరిగింది?

ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. అయితే ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన కరెన్సీ నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి, ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించవద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ తగు విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. తరువాత జస్టిస్ వర్మ దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్?ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అంతేకాదు జస్టిస్ వర్మను తొలగించాలని సీజేఐ– రాష్ట్రపతికి సిఫార్సు చేశారు. ఈ క్రమంలోనే ఆయన అభిశంసన అంశం పార్లమెంట్ ముందుకు వచ్చింది.

